# ౩౦- ఆస్తి పంపకం - ఆదేశాలు

عن ابن عباس ﷺ قال: قال رسول الله ﷺ: **((ألحِقوا الفرائض بأهلها فما بقي فهو لأولى رجل ذكرٍ))**

ప్రవక్త ﷺ ప్రబోధించారని, ఇబ్ను అబ్బాస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**వారసుల కోసం (ఖుర్ఆన్ లో) నిర్ణయించబడిన (ఆస్తి) వాటలను ఆయా వారసులకు ఇచ్చేయండి. ఆ తర్వాత ఏదయినా మిగిలితే మృతునికి అతి సన్నిహితులయిన పురుష బంధువులకు ఇవ్వాలి**". (బుఖారి, ముస్లిం).

عن ابي أمامة الباهلي ﷺ قال: سمعت رسول الله ﷺ يقول: **((إن الله قد أعطى كلَّ ذي حق حقه، فلا وصية لوارث))**

**"ప్రతి హక్కుదారుని హక్కును అల్లాహ్ నిర్ణయించాడు. ఏ వారసునికి (మరణించే వ్యక్తి) ప్రత్యేకంగా వీలునామా వ్రాయించకూడదు"** అని

ప్రవక్త ﷺ చెప్పగా నేను విన్నాను అని అబూ ఉమామ బాహిలి ఉల్లేఖించారు. (అబూ దావూద్, తిర్మిజి).

عن أسامة بن زيد رضي الله عنه أن النبي ﷺ قال: **((لا يرث المسلم الكافر ولا يرث الكافر المسلم))**

**"విశ్వాసుడు అవిశ్వాసుని (ఆస్తికి) వారసుడు కాజాలడు. అదే విధంగా అవిశ్వాసి విశ్వాసుని (ఆస్తికి) వారసుడు కాలేడు"** అని ప్రవక్త ﷺ తెలిపారని, ఉసామ బిన్ జైద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (ముస్లిం).

## విశేషాలుః

1- ఆస్తి పంపకాల వివరములు స్వయంగా అల్లాహ్ నిర్ణయించాడు.

2- వారసుని కొరకు ప్రత్యేకంగా వీలునామా వ్రాయకూడదు.

3- (అల్లాహ్ నిర్ణయించిన) వారసులకు వారి వాటా పంపకం జరిగిన తర్వాత, మిగిలనది మృతునికి అతి సన్నిహితుడైన పురుషునికి ఇవ్వాల్సి ఉంది.

4- విశ్వాసి అవిశ్వాసి (ఆస్తికీ), అవిశ్వాసి విశ్వాసి (ఆస్తికీ) వారసులు కాలేరు.